క్లుప్తంగా

కొవ్వూరులో గో ఆలింగనం



గోవుతో గోదావరి పరిరక్షణ సమితి, హిందూ ఐక్యవేదిక సభ్యులు

కొవ్వూరు: ప్రేమికుల దినోత్సవాన్ని వ్యతిరేకిస్తూ గోవును ఆలింగనం చేసుకునే కార్యక్రమం మంగళవారం స్థానిక గోశాలలో నిర్వహించారు. గోవు, గోదావరి పరిరక్షణ సమితి, హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి యోగా గురువు పతంజలి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గోవు, యోగా ఆవశ్యకత గురించి ఆయన వివరించారు. విదేశీ సంప్రదాయాలను విడనాడాలని సూచించారు. గో మాతను కాపాడుకుందాం అంటూ కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేశారు. నాయకులు పిల్లలమర్రి మురళీకృష్ణ, ఎం.రామచంద్రరావు, మారిశెట్టి మోహన్, గుడపాటి శ్రీహరి, కొండపల్లి రత్నసాయి, ముప్పరాజు శ్రీనివాసరావు, ఆకుల అంజి, కామర్సు ప్రసాద్, ఆకుల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మానవత' ఆర్థిక సాయం

నల్లజర్ల: పోతవరం శివారు కిష్టాయిగూడెంలో సంభవించిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన జొన్నకూటి గంగ కుటుంబానికి రూ.నాలుగు వేలు, సుభద్రపాలెంలో అనారోగ్యంతో బాధపడుతున్న పులికమిటి రవివర్మకు రూ.మూడు వేల ఆర్థిక సాయాన్ని మానవత సంస్థ మండల శాఖ సభ్యులు మంగళవారం అందజేశారు.కార్యక్రమంలో ఆ సంస్థ మండల శాఖ అధ్యక్షుడు గుళ్ళపూడి వెంకటరత్నం, భోగవల్లి వెంకటసుబ్బారావు, మణ్యం రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల పోస్టులకు ఇంటర్వ్యూలు

ఉండ్రాజవరం: మండలంలో ఖాళీగా ఉన్న నాలుగు గ్రామ వలంటీర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మంగళవారం ఇంటర్వ్యూలు నిర్వహించినట్టు ఎంపీడీఓ ఏ. శ్రీనివాసు తెలిపారు. మండలంలోని కాల్దారి, దమ్మెన్ను, తాడిపర్రు, ఉండ్రాజవరం గ్రామాల నుంచి ఒక్కొక్క పోస్టుకు ఇంటర్వ్యూలు నిర్వహించగా మొత్తం 8 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు.ఇంటర్వ్యూలను ఈఓపీఆర్‌డీ ముత్యం వీరాస్వామి నాయుడు నిర్వహించారు.

గేదెను ఢీ కొట్టిన లారీ

గోపాలపురం: స్థానిక బైపాస్ రోడ్డు మీదుగా జంగారెడ్డిగూడెం నుంచి దేవరపల్లి వెళుతున్న లారీ మంగళవారం రోడ్డు దాటుతున్న గేదెను బలంగా ఢీ కొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడిన గేదె అపస్మారక స్థితికి చేరుకుంది. గేదెను పరీక్షించిన స్థానిక వైద్యులు బతకడం కష్టమని చెప్పడంతో రైతు చిన్నం సూరయ్య కన్నీరు మున్నీరయ్యాడు. గేదె విలువ సుమారు రూ 50 వేలు ఉంటుందని రైతు తెలిపాడు.

వృద్ధురాలి అదృశ్యంపై కేసు



చాపర్ల రత్తమ్మ

గోపాలపురం: మండలంలోని గోపవరం గ్రామానికి చెందిన చాపర్ల రత్తమ్మ (85) అనే వృద్ధురాలు అదృశ్యమైంది. ఈ నెల 12వ తేదీ నుంచి ఆమె కనిపించడం లేదు. చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆమె తమ్ముడు మోతడికల అప్పారావు మంగళవారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్టు గోపాలపురం ఎస్‌ఐ కె.రామకృష్ణ విలేకరులకు తెలిపారు.

23న ఏలూరులో జిల్లా రజక సంఘ మహాసభ

గోపాలపురం: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రజక జన సంఘం మహాసభను ఈ నెల 23న ఏలూరులో నిర్వహిస్తున్నట్టు ఆ సంఘం అధ్యక్షుడు చిలకలపల్లి కట్లయ్య అన్నారు. స్థానిక రజక సంఘ సభ్యులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రజక వృత్తిదారుల సంక్షేమానికి వీలుగా ప్రభుత్వం అనేక జీఓలు ఇచ్చినా, కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా సంబంధిత పంచాయతీ అధికారులు మాత్రం వాటిని అమలు చేయడం లేదన్నారు. ఈనెల 23న రజకులు పెద్ద ఎత్తున ఏలూరు తరలి రావాలని కట్లయ్య కోరారు.కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు చింతాడ శ్రీనివాస్, విశాల శ్రీనివాస్, కడెల్లి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.500 సభ్యత్వం తీసుకుంటే ఏడాది బీమా

నల్లజర్ల: ప్రతి జన సైనికుడూ పార్టీ క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకోవాలని జనసేన పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ దొడ్డిగర్ల సువర్ణరాజు కోరారు. మండలంలోని తూర్పు చోడవరం గ్రామంలో పార్టీ మండల కన్వీనర్ చోడసాని బాపిరాజు ఇంటి వద్ద మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తన వెంట నడిచే కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ రూ.కోటితో నిధిని ఏర్పాటు చేశారని చెప్పారు. రూ.500 సభ్యత్వం తీసుకుంటే ఏడాది పాటు బీమా సౌకర్యం కూడా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కరాటం సాయి, పత్సమట్ల ధర్మరాజు, రుద్రా శ్రీను, పిల్లి కాంతారావు, ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, సత్తి బాబు,కవల సీత, తలారి వీరవేణి పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ కమిటీల నియామకం



వైఎస్సార్ సీపీ అనుబంధ కమిటీలను వెల్లడిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావు



కూచిపూడి సతీష్, పార్టీ మండల కన్వీనర్



కుసులూరి వెంకట సతీష్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్



గారపాటి రమాప్రభ, నియోజకవర్గ మహిళా కన్వీనర్



కదలి హైమావతి, పార్టీ మండల మహిళా కన్వీనర్



అనిసెట్టి సూర్యచంద్ర రావు, యువజన విభాగం మండల కన్వీనర్



మాధవరపు వెంకటేశ్వర రావు, మండల సేవాదళ్ చైర్మన్



పల్లి వెంకటరత్నారెడ్డి, మండల రైతు విభాగం కన్వీనర్

- ప్రకటించిన ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

దేవరపల్లి: వైఎస్సార్ సీపీ అనుబంధ కమిటీల నియామకాలు పూర్తయినట్టు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రకటించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న కార్యకర్తలకు ఈ కమిటీల్లో సముచిత స్థానం కల్పించినట్టు తెలిపారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తూ పదవులను కేటాయించామని చెప్పారు. పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్, సోషల్ మీడియా కన్వీనర్, దేవరపల్లి మండల అనుబంధ కమిటీలను మంగళవారం దేవరపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకట్రావు ప్రకటించారు. పార్టీ మండల కన్వీనర్‌గా కూచిపూడి సతీష్, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్‌గా కుసులూరి వెంకట సతీష్, నియోజకవర్గ మహిళా కన్వీనర్‌గా గారపాటి రమాప్రభ, మండల మహిళా కన్వీనర్‌గా కదలి హైమావతి, మండల యువజన విభాగం కన్వీనర్‌గా అనిసెట్టి సూర్యచంద్రరావు, మండల సేవాదళ్ చైర్మన్‌గా మాధవరపు వెంకటేశ్వరరావు, రైతు విభాగం మండల కన్వీనర్‌గా పల్లి వెంకటరత్నారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం మండల కన్వీనర్‌గా బొంతా భరత్ బాబు, ఎస్సీ విభాగం మండల కన్వీనర్‌గా గుదే రాజు, బీసీ విభాగం కన్వీనర్‌గా నారాయణ సుబ్రహ్మణ్యం, వాణిజ్య విభాగం కన్వీనర్‌గా వెలగా శ్రీనివాసరావు, ప్రచార కమిటీ కన్వీనర్‌గా కొమారపు శేఖర్, మైనార్టీ విభాగం కన్వీనర్‌గా షేక్ ముస్తఫాలను నియమించినట్టు వివరించారు.మండలంలోని వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీల కన్వీనర్లను కూడా ఆయన ప్రకటించారు. కొటారు వెంకట సుబ్బారావు (గౌరీపట్నం), కాంద్రు రామకృష్ణ(దుద్దుకూరు), సుంకర గంగరాజు (బందపురం), దుగ్గిన గంగాధర్ (దేవరపల్లి), కూచిపూడి దుర్గారావు(రామన్నపాలెం), శ్రీరంగం బ్రహ్మాజీ (ధుమంతునిగూడెం), సత్తి సాయిఈశ్వరరెడ్డి(కృష్ణంపాలెం), నరహరిశెట్టి దొరబాబు (యర్నగూడెం), సుంకవల్లి శ్రీనివాస్(సంగాయగూడెం), తాడిమళ్ల మహేంద్రకుమార్ (చిన్నాయగూడెం), విస్సాకోడేటి కోటేశ్వరరావు (యాదవోలు), పోతుల కృష్ణారెడ్డి (త్యాజంపూడి), ఆచంట శ్రీనివాసరావు(కురుకూరు), ఈడ్పుగంటి వెంకట వరప్రసాద్(పల్లంట్ల), మెంటిమి శ్రీనివాసరావు (లక్ష్మీపురం)ను నియమించినట్టు ఎమ్మెల్యే వివరించారు. కమిటీ కన్వీనర్లు గ్రామాల్లోని గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులను సమన్వయం చేసుకుంటూ పార్టీ విజయానికి పనిచేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్దనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి నరహరిశెట్టి రాజేంద్రబాబు, మండల కన్వీనర్ కూచిపూడి సతీష్, వైస్ ఎంపీపీ సాదే సుబ్బారావు, పార్టీ జిల్లా కార్యదర్శి గడా జగదీష్, ఎంపీటీసీ సభ్యులు సత్తి జగదీశ్వరరెడ్డి, నిత్యానందం, దుద్దుకూరు, గౌరీపట్నం సొసైటీల అధ్యక్షులు కాంద్రు రామకృష్ణ, గుత్తికొండ అచ్యుతరావు, కుందా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

క్షయ రోగులకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం పొందిన క్షయ రోగులతో శ్రీన్యూలాండ్ ల్యాబొరేటరీ ప్రతినిధులు, వైద్యులు

కొవ్వూరు: క్షయ రోగులను దత్తత తీసుకుని, వారికి పౌష్టికాహారం అందించడం అభినందనీయమని జిల్లా కుష్ఠు, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎస్.వసుంధర అన్నారు. పట్టణంలోని పీపీ యూనిట్‌లో మంగళవారం ప్రధాన మంత్రి టీబీ ముక్త్‌భారత్ అభియాన్ నిర్వహించారు.ఈ సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన శ్రీ న్యూలాండ్ ల్యాబొరేటరీ ప్రతినిధులు 100 మంది క్షయ రోగులకు పోషకాహార కిట్లు అందజేశారు. గోధుమ పిండి, కంది పప్పు, కోడిగుడ్లు, నువ్వుల పప్పు, వేరుశనగ పప్పు ఉండలు, చోడి పిండి వంటి బలవర్ధక ఆహారాన్ని టీబీ రోగులకు వారు అందజేశారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు సత్య, సుష్మ, కొవ్వూరు ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ కె.సాయికిరణ్ టీబీ రోగులకు ఆరోగ్య సలహాలు అందించారు.

సమన్వయంతో ప్రభంజనం సృష్టించాలి

- ఎమ్మెల్యే తలారి వెంకట్రావు
- వైఎస్సార్ సీపీ మండల శాఖ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

గోపాలపురం: నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని చూపించాలని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ సమావేశం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పోతిరెడ్డి నాగరాజు అధ్యక్షతన మంగళవారం స్థానిక కేఎస్ రెడ్డి కల్యాణ మండపంలో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారన్నారు.సీఎం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. మండల అనుబంధ కమిటీల అభ్యర్థుల జాబితాను పరిశీలించి త్వరలో ప్రకటిస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర అతిరాస కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ వుండవల్లి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, ఏఎంసీ ఉపాధ్యక్షుడు తోట నాగేశ్వరరావు, రాష్ట్ర క్రీడల విభాగం డైరెక్టర్ కప్పల వరలక్ష్మి, మండల సచివాలయ కన్వీనర్ తానింకి సత్యనారాయణ, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడిగా 'మరపట్ల'

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ కొవ్వూరు మండల ఎస్సీ సెల్ నూతన కమిటీని నియమించినట్టు ఇక్కడి హోం మంత్రి తానేటి వనిత కార్యాలయం నుంచి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ధర్మవరానికి చెందిన మరపట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులుగా పశివేదలకు చెందిన తలపాకుల రత్నకుమార్, దొమ్మేరుకు చెందిన నంద్యాల శోభన్‌బాబు నియమితులయ్యారు. సభ్యులుగా కొయ్య వెంకటేష్, ఈతకోటి వీర్రాజు, మాబాటి రవికుమార్, పసలపూడి సతీష్, పిట్టా మణికంత, వరిగేటి రామారావు, కరిసనాపు రాధాకృష్ణ, చిన్నం చిట్టిబాబు, యాళ్ల రవీంద్ర, మద్దిన శోభన్‌బాబు, పెదపాటి కోటేశ్వరరావు తదితరులు నియమితులయ్యారు.

మెరుగైన వేతన ఒప్పందం జరగకపోతే పోరాటమే

- ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మస్తాన్
- క్వారీ క్రషర్ కార్మిక సంఘ ప్రతినిధుల సమావేశం



ఐ.పంగిడి సమావేశంలో క్రషర్ కార్మిక సంఘ ప్రతినిధులు

కొవ్వూరు: దేవరపల్లి, కొవ్వూరు మండలాల్లో పనిచేసే స్టోన్ క్రషర్ కార్మికులకు యాజమాన్యాలు మెరుగైన వేతన ఒప్పందం అందించకుంటే న్యాయపోరాటం చేస్తామని ప్రగతిశీల కార్మిక సమాఖ్య (పీకేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే మస్తాన్ హెచ్చరించారు. ఆ రెండు మండలాల క్రషర్ కార్మిక సంఘ ప్రతినిధుల సమావేశం మంగళవారం ఐ.పంగిడిలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టోన్ క్రషర్ కార్మికులు, యాజమాన్యానికి మధ్య మూడేళ్లకొకసారి చేసుకునే వేతన ఒప్పందం జనవరి ఎనిమిదో తేదీతో ముగిసిందన్నారు. నూతన వేతన ఒప్పందం కోసం యాజమాన్యాలకు నోటీసులు కూడా ఇచ్చామన్నారు. ప్రస్తుతం క్రషర్ ఆడే కార్మికునికి 24 గంటల పనికి రూ.1,000 నుంచి రూ.1,100 వరకూ వేతనం చెల్లిస్తున్నారన్నారు.అయితే క్వారీ పరిశ్రమ సంక్షోభంలో ఉందని చెబుతూ వేతనాల పెంపునకు యాజమాన్యం సుముఖత చూపడం లేదన్నారు. ప్రతి కార్మికుడికి రోజు వేతనం అదనంగా రూ.500, నెల జీతం రూ.5 వేలు పెంచాలని డిమాండ్ చేశారు. క్రషర్ ఆడే కార్మికుడి రోజుకు 150 గ్రాముల బెల్లం, అరటి పండ్లు, మాస్కులు అందించాలని మస్తాన్ కోరారు. ప్రతి కార్మికునికీ రూ.10 లక్షల బీమా సదుపాయం, ప్రమాదంలో మరణించిన కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం చెల్లించాలన్నారు. సమావేశంలో నాయకులు ఘంటా కృష్ణ, కందుల వెంకట్రావు, సత్యనారాయణ, ఏడుకొండలు, దేశాబత్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

గోపాలపురం: అదనపు కట్నం వేధింపుల అభియోగంపై ఏలూరు జిల్లా దెందులూరు మండలం పోతునూరుకు చెందిన పెట్లా ఉదయ్‌కుమార్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్టు గోపాలపురం ఎస్‌ఐ కె.రామకృష్ణ మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండలంలోని వేళ్లచింతలగూడేనికి చెందిన బంటు అనూషకు పెట్లా ఉదయ్‌కుమార్‌తో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వివాహ సమయంలో రూ.4.50 లక్షల నగదు, ఐదు కాసుల బంగారాన్ని అనూష పుట్టింటి వారు కట్నంగా ఇచ్చారు. మరో రూ.లక్ష అదనపు కట్నం తేవాలంటూ కొంతకాలంగా ఉదయ్‌కుమార్ తనను శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నాడంటూ అనూష పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని స్థానిక ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

సూచించిన ఎరువులు, పురుగు మందులే వాడాలి

గోపాలపురం: వర్జీనియా పొగాకు ఉత్పత్తిలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని గోపాలపురం పొగాకు వేలం నిర్వహణాధికారి ఎం.ఆదిశేషయ్య అన్నారు. పొగాకు రైతులకు యాజమాన్య పద్ధతులపై మంగళవారం ఆయన గోపాలపురం సొసైటీ అధ్యక్షుడు కూసం రామమోహన్‌రెడ్డి ఇంటి వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదిశేషయ్య మాట్లాడుతూ సీటీఆర్‌ఐ సూచించిన ఎరువులు, పురుగు మందులను మాత్రమే ఉపయోగించాలన్నారు. సీనియర్ గ్రేడింగ్ అధికారి హేమస్మిత మాట్లాడుతూ క్యూరింగ్ సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటించి అవశేషాలు లేని నాణ్యమైన పొగాకును అమ్మకాలకు తీసుకు రావాలన్నారు. అనంతరం ఆదర్శ పొగాకు రైతుగా ఎంపికైన కూసం రామమోహన్‌రెడ్డికి మెమెంటో అందజేశారు.

మనుస్మృతి ప్రతుల దహనం

నిడదవోలు: పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మంగళవారం కుల వివక్ష, వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో శిక్షా స్మృతి, మను స్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ నాయకుడు జువ్వల రాంబాబు మాట్లాడారు. మహర్షి దయానంద సరస్వతి 200వ జయంతి సందర్భంగా మర్రి కృష్ణారెడ్డి హిందీలో రచించిన మనుస్మృతి గ్రంథాన్ని హైదరాబాద్‌లో మూడుగుల నాగఫణిశర్మ ఆవిష్కరించడాన్ని నిరసిస్తున్నామన్నారు. ఈ మేరకు అనువాదుల అపవిత్ర గ్రంథమైన మనుస్మృతి ప్రతులను దహనం చేశామన్నారు. కార్యక్రమంలో పి. చినబాబు, టి.సర్వేశ్వరరావు, యు.శేఖర్, గుమ్మడి రమేష్, దాకే కృష్ణ, నాని, అశోక్, సతీష్ పాల్గొన్నారు.

సౌందర్యలహరి పారాయణ ఓ వరం



ఆధ్యాత్మికవేత్త ప్రభాకరశర్మను సన్మానిస్తున్న దృశ్యం

దేవరపల్లి: పూర్వ జన్మ సుకృతం ఉంటేనే ఆది శంకరాచార్యులు రచించిన సౌందర్యలహరి పారాయణ సాధ్యపడుతుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దోర్బల ప్రభాకరశర్మ అన్నారు. సౌందర్యలహరి 100 శ్లోకాల పారాయణ దేవరపల్లిలోని సద్గురు ఆది శంకరాచార్యుల మందిరంలో పూర్తయ్యింది. ఈ సందర్భంగా మంగళవారం ఆయన శిష్యులు, ధ్యాన మందిర కమిటీ సభ్యులు ప్రభాకరశర్మను ఘనంగా సన్మానించి, ఆదిశంకరాచార్యుల చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ప్రభాకరశర్మ మాట్లాడుతూ మందిరంలో మహిళలు 100 శ్లోకాలను అక్షర దోషాలు లేకుండా చదివి ఎంతో పునీతలయ్యారని కొనియాడారు. మార్చిలో కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్థానిక ఆదిశంకరాచార్యుల మందిరం, శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి రానున్నారని చెప్పారు. కార్యక్రమంలో మందిర కమిటీ సభ్యులు, పారాయణం చేసిన మహిళలు పాల్గొన్నారు.

ప్రలోభ రాజకీయాలకు యువత ఆకర్షితులు కావొద్దు

కొవ్వూరు: కులం, డబ్బు, హోదాలతో ప్రలోభ పెట్టే రాజకీయ పార్టీల ఆకర్షణ బారిన యువత పడరాదని బీజేపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ పోలింగ్ బూత్ కమిటీల అధ్యక్షుడు నాగలింగం శివాజీ అన్నారు. ఆ పార్టీ మండల శక్తి కేంద్ర సమావేశాన్ని మంగళవారం మండలంలోని ఐ.పంగిడి గ్రామంలో నిర్వహించారు. బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు పెరుగు పోతురాజు సమావేశానికి అధ్యక్షత వహించారు. నాలుగేళ్ల కిత్రం ఇదే రోజున జమ్ము కాశ్మీర్‌లోని పుల్వామాలో ఉగ్రవాదుల దాడిలో వీర మరణం పొందిన నలభై మంది సైనికులకు నివాళులు అర్పించారు. ఫిబ్రవరి 14న దేశాన్ని ప్రేమించే ప్రేమికుల రోజుగా నిర్వహించాలని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి పిక్కి నాగేంద్ర సూచించారు. పాలోతు పెద్దిరాజు, రుద్రబోయిన శ్రీనివాస్, పుణ్యమంతుల స్వామి, ఆరేపల్లి నరేంద్ర, చొటుపల్లి దుర్గారావు, పేపకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యకరమైన జీవనం

- అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో సైకిల్ ర్యాలీలు
- పాల్గొన్న వైద్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు,వైఎస్సార్ సీపీ నేతలు



పెరవలి మండలం కానూరులో సైకిల్ ర్యాలీ

నల్లజర్ల: ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా వెల్ నెస్ సెంటర్ల ద్వారా వ్యాయామంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం వివిధ గ్రామాల్లో విద్యార్థులతో కలసి ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. అనంతపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ బంక జయలక్ష్మి, సర్పంచ్ కమలకుమారి, ఉప సర్పంచ్ కలం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే దూబచర్ల, పుల్లలపాడులలో నిర్వహించిన ర్యాలీల్లో డాక్టర్ సిరాజుద్దీన్, సీహెచ్ఓ చంద్రశేఖరరాజు, డాక్టరు గంగాధరం, యోగా గురువు దూబగుంట్ల రాజారావు పాల్గొన్నారు.

కొవ్వూరు: వెల్ నెస్ సెంటర్ల ద్వారా అందిస్తున్న 12 రకాల వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండలంలోని ఐ.పంగిడిలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. గౌరీపట్నం పీహెచ్‌సీ వైద్యాధికారి టి.సూర్యకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీకృష్ణుడు, అంగన్వాడీ, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే దొమ్మేరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో కాపవరంలో వైద్య ఆరోగ్య సిబ్బంది సైకిల్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, సర్పంచ్ సుంకర సత్యనారాయణ హెల్త్ ఆఫీసర్ జి.చందు పాల్గొన్నారు.

పెరవలి: మండలంలోని కానూరు పీహెచ్‌సీ వద్ద ఆయుష్మాన్ భారత్ సైక్లింగ్ ఫర్ హెల్త్ ర్యాలీని డాక్టర్ తేజశ్రీప్రారంభించారు. నడుపల్లి, కానూరు గ్రామాల్లో ఈ సైకిల్ ర్యాలీ సాగింది. వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షుడు కొమ్మిశెట్టి రాము, పీహెచ్‌సీ డాక్టర్ కె.హేమరాజు, సర్పంచులు భావన మధు, బీరా సత్యవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉండ్రాజవరం: స్థానిక పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది, విద్యార్థులు సైకిల్ ఫర్ హెల్త్ అనే కార్యక్రమం నిర్వహించారు. సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. ఉండ్రాజవరం పీహెచ్‌సీ డాక్టర్ రాజనాల ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచులు పాల్గొన్నారు.

తాళ్లపూడి: మలకపల్లి, తాళ్లపూడి పీహెచ్‌సీల ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. మలకపల్లిలో జరిగిన ర్యాలీలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, వైద్యాధికారి మైఖేల్, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తాళ్లపూడిలో నిర్వహించిన ర్యాలీలో జెడ్పీ వైస్ చైర్ పర్సన్ పోశిన శ్రీలేఖ, డాక్టర్ అనురాధ, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.